తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
07 నవంబర్ 2024
పేజీలు : 08
Follow :

# ఎన్యూమరేటర్లకు సహకరించాలి

- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**
- **పలు గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన కలెక్టర్**



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 6 (జనంసాక్షి) :** సమగ్ర కుటుంబ సర్వే లో ప్రజలు భాగస్వాములై ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కోరారు. బుధవారం వరంగల్ జిల్లా గీసుకోండ మండలం ఉకల్ హావేలి గ్రామంలో, నర్సంపేట మండలం పాత మగ్దుంపురం గ్రామములో, చెన్నారావుపేట మండలం అమినాబాద్ గ్రామంలో, పర్వతగిరి మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే భాగంగా క్షేత్ర స్థాయిలో గృహాల గుర్తింపు, స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించారు. సర్వే సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్స్వయంగా పరిశీలించారు. ప్రతి ఇంటిలోని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకో కూడదని తెలిపారు. సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదటి దశలో నేటి నుండి ఈ నెల 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, రెండవ దశలో ఈ నెల 9వ తేదీ నుండి సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు. జిల్లాలోని 3 అర్బన్ (జిడబ్ల్యు ఎంసీ, వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీ లు), 11 మండలాల్లోని మొత్తం సుమారు 2 లక్షల 64 వేల ఇండ్ల సర్వే నిర్వహణకు 1841 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసి సర్వే నిర్వహణకు 1841 మంది ఎన్యూమరేటర్లును నియమించామని, రిజర్వ్ లో 184 మందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పర్యవేక్షణకు 184 మంది, రిజర్వడ్ లో 20 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విఓఎస్ లను నియమించినట్లు తెలిపారు. గణనకు 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ గా కేటాయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పి సీఈఓ సర్వే నోడల్ అధికారి రామిరెడ్డి, సిపిఓ గోవింద రాజన్, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, గణకులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు
# ప్రజలు సహకరించాలి

- **ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, నవంబర్ 06(జనంసాక్షి) :** సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుదవారం ఒక ప్రకటనలో కోరారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదటి దశ ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, రెండవ దశ సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు. జిల్లాలో 9 మండలాల్లో 88,071ఇండ్లు సర్వే నిర్వహణకు 902 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసినట్లు, సర్వే నిర్వహణకు 721 మంది ఎన్యూమరేటర్లును నియమించామని, రిజర్వ్ లో 103 మందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పర్యవేక్షణకు 71 మంది, రిజర్వడ్ లో 15 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విఓఎస్ లను నియమించినట్లు తెలిపారు. గణనకు 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ గా కేటాయించినట్లు ఆయన స్పష్టం చేశారు. సర్వేపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ఎన్యూమరేటర్లు కు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, ఎన్యూమరేటర్లకు అవసరమైన స్టేషనరీతో మిగతా 2లో..

## మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వం
# మరింత దృష్టి సారించాలి



- **ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

**భైంసా (జనంసాక్షి) :** మత్స్యకారుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం గడ్డెన్న వాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల వదిలే కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా మాట్లాడారు... ఈ సంవత్సరం 13 లక్షల ఇరవై వేల చేప పిల్లలను ప్రభుత్వం 100% రాయితీతో పంపిణీ చేస్తుందన్నారు.అయితే గత సంవత్సరం ఇరవై ఐదు లక్షల చేప పిల్లలు వదిలారని, ఈ సారి ఆలస్యం గా పంపిణి చేశారని, ఈ సారి ప్రభుత్వం ప్రాజెక్ట్ కు 25 లక్షల చేప పిల్లలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో మత్స్యకారుల పక్షాన పోరాడుతానన్నారు. నియోజకవర్గంలో 364 చెరువుల్లో మూడుకోట్ల 25 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి మరింత రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పంపిణీ ప్రక్రియ ఆలస్యమైనందున అధికారులు త్వరితగతిన చెరువుల్లో చేప పిల్లలను వదలాలని, వారికి మత్స్య సంపద జీవనధారమని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఏడి తో పాటు, మత్స్యకార సంఘం నాయకులు, కౌన్సిలర్లు గౌతం పింగ్లే, సువర్ణ పోశెట్టి, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు సోలంకే భీమ్రావు, రమేష్,పండిత్ రావు పటేల్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట లింగురాం, బిజెపి పట్టణ అధ్యక్షులు మల్లేష్, నాయకులు తూమొల్ల దత్తాత్రి,తదితరులు పాల్గొన్నారు.

# తప్పొప్పులకు తావుండొద్దు

- **సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలి..**
- **ఇంటింటికి వెళ్లి సమగ్రంగా సర్వే నిర్వహించాలి..**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని, తప్పుడు సమాచారం ఇవ్వొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కృష్ణ కాలని, గణపురం మండలంలోని 3వ వార్డులో జరుగుతున్న హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఒక్క కుటుంబాన్ని వదిలిపెట్టకుండా వివరాల సేకరణ చేయాలని సూచించారు. కుటుంబ వివరాలు చెబితే ఏదో జరుగుతుందనే అపోహలు ఉండొద్దని వివరాలు గోప్యతగా ఉంచుతామని అన్నారు. బుధ, గురువారాల్లో రెండు రోజుల పాటు గ్రామ పంచాయతి, మున్సిపాలిటీలో సమగ్ర ఇంటింటి కుటుంబ జాబితా సర్వే చేయనున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ఒక్క ఇంటిని కూడా వదలకుండా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను నియమించామని చెప్పారు. ఈ నెల 6 నుండి 7 వరకు హౌస్ లిస్టింగ్ సర్వే చేస్తామని, తదుపరి 8 నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, జిల్లా నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. రెండు రోజులు ఎన్యుమరేటర్లు ఇంటింటికి స్టిక్కర్ అంటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 8 నుంచి సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్ లెట్ లో పొందుపరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఫారంలో అడిగిన అంశాల ఆధారంగా అన్ని అంశాలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని, సమాచారంలో తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు. పూర్తిస్థాయి సమాచారం సర్వేలో ఉంటే ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో 12 మండలాలు, భూపాలపల్లి మున్సిపాలిటీ కలిపి మొత్తం 1,31,030 ఇండ్లు ఉన్నాయని, వీటి సర్వే నిమిత్తం 993 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి 934 మంది ఎన్యూమరేటర్లు, 101 మంది సూపర్ వైజర్లను నియమించామని తెలిపారు. గణన ప్రక్రియకు నియమించిన మండల, నియోజకవర్గ, జిల్లా ప్రత్యేక అధికారులకు, సూపర్ వైజర్లకు, ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్ వాడి, విఓఎస్ సిబ్బందిని సర్వే ప్రక్రియకు నియమించడం జరిగిందని తెలిపారు. సర్వే వివరాలను ఏరోజు కారోజు మిగతా 2లో..

# ప్రజాసమస్యలకు చిత్తశుద్ధితో పరిష్కారం చెప్పాలి

- సిర్పూర్ (టి), చింతలమానే పల్లి పోలీస్ స్టేషన్ ల సుదర్శన
- ఎస్. పి శ్రీనివాసరావు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ( జనం సాక్షి) :** పోలీసు అధికారులు ప్రజల నుండి వచ్చే సమస్యలు, ఫిర్యాదులను పరిష్కరించడంలో చిత్తశుద్ధి చూపాలని ఎస్.పీ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ( టి), చింతల మనే పల్లి పోలీస్ స్టేషన్లను ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలీసులు అంటే ప్రజల్లో విశ్వాసం, నమ్మకం ఉంచుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రజాసేవలో 24 గంటలు ఉండే విధంగా సేవలు అందించాలని అన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ 24 గంటలపాటు గస్తీ నిర్వహించాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ చేయాలని, అలాగే దొంగలను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కలిగించి సైబర్ క్రైమ్ నేరాలను అదుపు చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్పి వెంట కాగజ్ నగర్ డిఎస్పి రామానుజన్, కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏం .రమేష్, సబ్ ఇన్స్పెక్టర్లు కమలాకర్,నరేష్ , పోలీసులు , సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేలో నేతకానీలు సమగ్ర వివరాలు అందించండి



**బెల్లంపల్లి, నవంబర్ 6, (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేలో నేతకానీలు తమ సమగ్ర వివరాలు అందించాలని తెలంగాణ రాష్ట్ర నేతకానీ మహర్ సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శి కామెర శ్రీనివాస్ తెలిపారు. కుల గణన సమగ్ర సర్వేలో తెలంగాణ గెజిట్ 40 నెంబర్లో నేతకానికి బదులుగా అచ్చు తప్పుగా మాల సాలె, నేథాని అని వస్తుందని నేతకాని ప్రజలందరూ దీన్ని గమనించి నేతాని అచ్చు తప్పుగా వచ్చిన గెజిట్ నంబర్ 40 లో నేతకానిగా నమోదు చేయించుకోవాలని అన్నారు. అలా చేయని పక్షంలో నేతకాని కులం అంతరించిపోయే పెద్ద ప్రమాదం పొంచి ఉందని అన్నారు. సర్వేకు వచ్చే అధికారులతో గెజిట్ నెంబర్ 40లో నేతకాని అని నమోదు చేయించుకోవాల నో తెలంగాణ నేతకాని సమాజాన్ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై అవగాహన



**బేల, నవంబర్ 6 ( జనం సాక్షి ) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బుధవారం మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు ఎస్సై రాధిక అవగాహన సదస్సు నిర్వహించరు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భగవాన్లు,అధ్యాపకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం వాకింగ్ వెళ్తుండగా వ్యక్తిని ఢీకొన్న గుర్తు తెలియని వాహనం



**రఘునాథపల్లి (జనంసాక్షి) :** వరంగల్ జాతీయ రహదారిపై వరుస ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. పది రోజుల వ్యవధలోనే నలుగురు మృతి చెందారు. తాజాగా రఘునాథపల్లి మండల కేంద్రంలోని పెట్రోల్ పంపు సమీపంలో బుధవారం ఉదయం వాకింగ్ వెళ్తున్న రఘునాథపల్లి గ్రామానికి చెందిన చింతకింద ఎల్లయ్య (60 ) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడాడ్డు. జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఎల్లయ్య మృతి తో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య నలుగురు పిల్లలు ఉన్నారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రఘునాథపల్లి పోలీసులు తెలిపారు.

## ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన సదస్సు

- అడిషనల్ కలెక్టర్ మోతిలాల్




**చెన్నూర్, నవంబర్ 6 (జనం సాక్షి) :** మండలంలోని అంగరాజ్ పల్లి రైతు వేదికలో వరి ధాన్యం , పత్తి కొనుగోళ్లపై అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు వరి పంటలు కోత సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి హార్వెస్టర్ యజమానులు ఆర్పియం 18 మెయింటైన్ చేయాలని రైతులు వరి ధాన్యాన్ని పొలం వద్దనే ఆరబెట్టుకొని కొనుగోలు సెంటర్ కి తీసుకురావాలని కోరడం జరిగింది. సన్న, దొడ్డు రకాల ధాన్యాన్ని గుర్తించి కొనుగోలు సమయంలో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల వారిని కోరారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తిన ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని వారికి తమ ఫిర్యాదులు తెలియజేయాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి కల్పనా మాట్లాడుతూ పత్తిలో పాటించవలసిన మెలుకువల గురించి మరియు నాణ్యత ప్రమాణాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి ,వ్యవసాయ సహాయ సంచాలకులు బానోతు ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి మార్క్ స్టన్, వ్యవసాయ విస్తరణ అధికారి అర్చన, మండల పరిధిలోని ఏఈవోలు, రైతులు, హార్వెస్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఆర్థికసాయం



**రఘునాథపల్లి (జనంసాక్షి) :** మండలంలోని గబ్బెట గ్రామంలో నిన్న షార్ట్ సర్క్యూట్ ద్వారా ఇల్లు దగ్ధమైన విషయాన్ని తెలుసుకొని పెండ్యాల నరేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయలు 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయం అందించిన ఆయుష్మాన్ హాస్పిటల్ డాక్టర్ ప్రొఫెసర్ తెలంగాణ మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బిక్షపతి గారు మరియు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ముదిరాజ్ పాల్గొని వారికి ఆర్థిక సహాయం అందించినారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షులు రాంప్రసాద్ పెండ్యాల కొమురయ్య పెండ్యాల సత్యనారాయణ రామాంజనేయ పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

కూడిన కిట్ అందచేసినట్లు తెలిపారు. సర్వే చేసే ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే విస్తృత సమాచారం ఇచ్చి ప్రజలు సర్వేకు అవసరమైన అన్ని పత్రాలు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పించుట జరుగుతుందని తెలిపారు. ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని, అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్బంగా ఇంటిని సందర్శించిన ట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అంతేకాక ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్, ఆకస్మిక తనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**ఖానాపురం నవంబర్ 6 (జనం సాక్షి) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఖానాపురం ఆధ్వర్యంలో 4 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఖానాపురం ధర్మ రావు పేట బుధురావుపేట మంగళ వారి పేట సెంటర్లను ఉమ్మడి వరంగల్ జిల్లా ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాఖమూరి హరిబాబు నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ వైస్ చైర్మన్ గారు ఆంజనేయులు సీఈఓ డైరెక్టర్లు వేములపల్లి సునీత బుషబోయేనా రాజు మేకల కుమారస్వామి బుద్దె తిరుపతి సొంటి లక్ష్మణ్ అన్ని గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు రైతులు సంఘ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు

## తాడిచర్ల పాఠశాల తనిఖీ



**మల్హర్, నవంబర్ 06(జనంసాక్షి) :** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం లోని జెడ్పి హెచ్ఎస్ తాడిచర్ల పాఠశాల లో బుధవారం రోజున జిల్లా విద్యాధికారి రాజేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుచు పదవతరగతి లో 100%శాతం ఉత్తీర్ణత సాధించటానికి పాఠశాలలో ప్రత్యేక తరగతుల నిర్వహణ ఎలా జరుగుతుంది అని ఆరా తీశారు. పదవ తరగతి లో వంద శాతం ఉత్తిర్ణత సాధించటానికి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిఈఒ, ఎంఈఓ లక్ష్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేకు ప్రజా ప్రతినిధులు సహకరించాలి

- ఎమ్మెల్యే జిఎస్ఆర్



**శాయంపేట నవంబర్ 6 ( జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయన రావు అన్నారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలో చేపట్టిన కులగనన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రణాళికలు రూపొందించి అమలు చేయడమే ఈ సమగ్ర సర్వే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో, ఏ ఎస్ ఓ ప్రవీణ్ కుమార్ నాయకులు దూదిపాల బుచ్చిరెడ్డి, చిందం రవి, చల్ల చక్రపాణి, పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారేపల్లి గట్టయ్య, చిరంజీవి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## తప్పొప్పులకు తావుండొద్దు

డేటా ఎంట్రీ చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి డేటా ఎంట్రీ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలాల్లో, నియోజకవర్గాల్లో సర్వే పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించామని, క్షేత్రస్థాయిలో సర్వే తీరు పరిశీలిస్తారని, ఏదేని సమస్య వస్తే జిల్లా అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ సర్వేలో ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి, కుల అంశాలను ప్రధానంగా ఈ సర్వేలో గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధానంగా సర్వేలో ఎలాంటి అపోహలకు గురికావద్దని ప్రజలకు సూచించారు. సర్వే అంతా గోప్యంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డిఓ, నియోజకవర్గ నోడల్ అధికారి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, శ్రీనివాస్, ఎంపీడిఓ భాస్కర్, సూపర్ వైజర్ ఉష, ఎన్యూమరేటర్ సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
వరంగల్ - హన్మకొండ - జనగాం - ములుగు - ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి మహబూబామాబాద్,
ఆదిలాబాద్- నిర్మల్- మంచిర్యాల- కొమురంభీం ఆసిఫాబాద్
గురువారం 07 నవంబర్ 2024


# చిరబోయిన అజేందర్ కుటుంబానికి సబ్బండ వర్ణాల అండ

● లక్ష ఆరువేల రూపాయలు అంజలి పేరున పోస్టల్ డిపాజిట్

**నర్సంపేట నవంబర్ 6 ( జనం సాక్షి) :** వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిరబోయిన అజేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి తెలుసుకొని గ్రామంలోని ఉద్యోగ-వ్యాపార వ్యవసాయదారులు 41651 రూపాయలను , ఎం ఈ పి ఏ మెపా (ముదిరాజ్ ఎంప్లాయ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ) 24,518 - బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు 12610, భీమండి ఫ్రెండ్స్ 25000, భవన నిర్మాణ కార్మికులు 2200 రూపాయలను సబ్బండ వర్గాలు కలిసి రాజేందర్ కుమార్తె అంజలి కి పోస్ట్ డిపాజిట్లో లక్ష రూపాయలు జమ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగి గ్రామస్తుడు మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. కలామ్స్



ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే ఆజేందర్ చనిపోవడం చాలా దుస్థికరమని అన్నారు, వారి పిల్లలకు విద్య పరంగా పూర్తిస్థాయి సహకారం ఫౌండేషన్ అందిస్తుందని తెలియజేశారు. భీమండి ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు మెరుగు కుమార్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండి కష్టాలను అనుభవిస్తూ బతుకుదెరువు కోసం 20 సంవత్సరాలు భీమండి లో కూలి పని చేశామని, మా తోటి మిత్రుడు చనిపోవడం చాలా దురదృష్టకరమని బాధాకరమని ఆవేదన చెందారు. మేస్త్రి సంఘం మిత్రులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి లేబర్ కు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు చూసుకుంటామని అన్నారు. మెపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి చిరుత వెంకటేశ్వర్లు సంయుక్తంగా మాట్లాడుతూ పిల్లల చదువుకు మెపా బాధ్యత వహిస్తుందని అన్నారు. అనంతరం అజెందర్ భార్య శ్రావణి మాట్లాడుతూ మా కుటుంబానికి సహకారం అందించిన సబ్బండ వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా కుటుంబ సభ్యులు దాతలు అందరు కలిసి అజేందర్ చిత్రపటానికి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు మరియు గ్రామ ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారులు కొండ్రెడ్డి సాంబ రెడ్డి,రుద్రరాజు, పోగుల అశోక్, కాసాని రవి,కుక్కల రవి,పులి రాజ్ కుమార్,మెపా రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి, నీరటి రాజు, చిరుత వెంకటేశ్వర్లు,దుండి అశోక్, బీవండి మిత్రులు మెరుగు కుమారస్వామి,అందె సత్యం,యాదగిరి,రవి అనిల్,రాజు గ్రామ కులస్తులు అందరు కలిసి ఆర్థిక సాయం అందజేశారు

# 13న కొత్తకొండ వీరభద్రస్వామి జాతర టెండర్లు

**భీమదేవరపల్లి నవంబర్ 06(జనం సాక్షి) :** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం జనవరి 2025 సంవత్సర జాతర టెండర్ల నిర్వహించబడును టెండర్ల వివరములు కొబ్బరికాయలు పూజా సామాగ్రి, గుమ్మడికాయలు కోర మీసాలు,కొబ్బరి చిప్పలు,కుడుకలు బియ్యం బట్టలు, పుట్నాలు పాలాలు, తలనీలాలు సేకరణ ,పార్కింగ్ చేసుకొనుట ,తడకలు పందిర్లు వేయుటకు, గాను విద్యుత్ దీపాలంకరణ లైటింగ్ వేయటం, వంట పాత్రలు వంట సామాగ్రి, రంగులు సున్నాలు వేయుటగాను టెండర్లు13/11/2024 బుధవారం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# నల్లగుంట గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు భూక్యా శంకర్...



**ములుగు/వెంకటాపూర్, నవంబర్ 6 (జనం సాక్షి):** నల్లగుంట గ్రామంలో నూతన నల్లగుంట గ్రామ అభివృద్ధి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా భూక్యా శంకర్,ఉపాధ్యక్షులు మెరుగు మల్లయ్య, కోశాధికారి కోమురవెల్లి రమేష్,ప్రధాన కార్యదర్శి ఒంటెరు రాములు, సభ్యులు అంబటి నరసయ్య,మందల రణధీర్ రెడ్డి,పెన్ రెడ్డి రమణారెడ్డి,రెడ్డి నరసయ్య,చెరుకు రజనీకాంత్,బానోతు పాప నాయక్ లను ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు భూక్యా శంకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తోడ్పాటు చేస్తామని,అధ్యక్షులు ఎన్నుకున్నందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**చెన్నారావుపేట (జనంసాక్షి) :** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని అమృతండా గ్రామంలో భూక్య దివ్య,నరసింహస్వామి, బోడ సార్కులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా వాటిని బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బోడ నరసింహ, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**టేకుమట్ల, నవంబర్ 6 (జనంసాక్షి) :** మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెలిశోజు శంకరయ్య మృతి చెందగా మృతుని కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ముదిరాజ్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు జక్కుల కుమార్ మృత దేహనికి నివాళులు అర్పించి, మృతుడి కుటంబానికి 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఆయన వెంట గ్రామస్తులు దుబాల రాజయ్య, రామగిరి సత్యం, జక్కులు కిరణ్ తదితరులు ఉన్నారు.

## 108లో ఉద్యోగ అవకాశాలు

**చిట్యాల నవంబర్ 6 (జనంసాక్షి) :** ఈఎమ్ఆర్ఐ 108 అంబులెన్స్ వాహనాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ తెలిపారు. భూపాలపల్లి జిల్లా 100 పడకల ఆసుపత్రిలోని 108 కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇంటర్వ్యూలు.ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టులకు ఎమ్ఎల్ టి,డిఎంఎల్టీ,జిఎన్ఎమ్,ఏ ఎన్ఎమ్,బిఎస్సి, బీజెడ్ సి,బి ఎస్సి నర్సింగ్,చేసి ఉన్న 30 ఏళ్ల లోపు వయస్సు వారు అర్హులు.ఉద్యోగం సాధించిన అభ్యర్థులు రాష్ట్రంలో ఎక్కడైనా విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని ఆసక్తి గల అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ సెట్ తో ఇంటర్వ్యూలకు రావాలని 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ పేర్కొన్నారు.

# కుల సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

● ప్రతి ఒక్కరు నిజాలు చెప్పాలి
● జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్



**పాలకుర్తి, నవంబరు 06(జనంసాక్షి) :** కుల సర్వేను గ్రామాల్లో సమగ్రంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరు నిజాలు మాత్రమే చెప్పే విధంగా సర్వే చేయాలని, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఏరియాలో ఇంటి సర్వేను కలెక్టర్ పరిశీలించి. ఒకరి ఇంటికి వెళ్లి స్వయంగా సిక్కర్ను అంటించారు. ఈ సందర్యంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలోని అన్ని ప్రశ్నలకు సమాధానాలను సమగ్రంగా పొందుపరచాలని అధికారులకు సూచించారు. ఫారంలో ఉన్న 75 ప్రశ్నల సమాధానాలకు నిజాలు మాత్రమే రాసే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. రెండు రోజులు ఇంటిని గుర్తించి ప్రతి ఇండ్లకు స్టిక్కర్లు వేయించాలని ఆదేశించారు. ఆ తర్వాత కుల సర్వేను చేపట్టాలని అన్నారు. కొంత మంది వలస వెళ్లిన వారు అందుబాటులో లేకుంటే ఆ ఇంటిలో ఒక్కరున్న పూర్తి వివరాలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండగడప సుశీల, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఆర్ఐ రాకేష్, పంచాయతీ కార్యదర్శి కపిలవాయి వెంకటేశ్వరాచారి తదితరులు ఉన్నారు.

# సర్వే రోజువారి నివేదికలను సమర్పించాలి

● జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్



**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 06(జనం సాక్షి):** బుధవారం నుండి ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మహబూబాబాద్ పట్టణం లోని సోమ్లాతండా, 26 వార్డు ఆదర్శనగర్, జమండ్లపల్లి అంబేద్కర్ నగర్, మహబూబాబాద్ మండలం పర్వతగిరి, కంబాలపల్లి గ్రామాల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం సిబ్బందిని నియమించడం జరిగిందని, ఈ రోజు నుండి మూడు రోజులు కుటుంబాలు, ఇంటి నెంబర్లు, గ్రామం, వార్డు, కుటుంబాల సంఖ్య, ఇంటింటి స్టిక్కరింగ్ చేసి ప్రాథమిక సమాచారం సేకరిస్తారని, అనంతరం పూర్తి సర్వే 9 తారీకు నుండి కొనసాగుతుందని ఈ సర్వే కోసం (1884) మంది ఎన్యుమరేటర్లను నియమించి వారిపై (186) మంది సర్వే సూపర్వైజర్ లను నియమించడం జరిగిందన్నారు. 2 లక్షల 45 వేల 953 కుటుంబాల (గృహాల) సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎంపీడీవో రఘుపతి తదితరులు ఉన్నారు.

# సమగ్ర సమాచారంతో సర్వే నిర్వహించండి

● నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ ఎంజీఎం నవంబర్ 6 (జనంసాక్షి):** సమగ్ర సమాచారంతో సర్వే నిర్వహించాలని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బుధవారం నుండి ప్రారంభించనున్న నేపథ్యంలో నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29వ డివిజన్ రామన్నపేట లోగల కుంటి భద్రయ్య ఆలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నగర మేయర్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. సమావేశ అనంతరం ఎన్యుమరెటర్లు నిర్వహిస్తున్న సర్వే,స్టికర్ లను గృహాలకు అంటిస్తున్న తీరును మేయర్ కమిషనర్ లు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బల్దియా అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి ఈ ఈ లు మహేందర్ సంతోష్ బాబు స్థానిక నాయకులు పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**పాలకుర్తి, నవంబరు 06(జనంసాక్షి) :** కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పాలకుర్తి, తొర్రూరు, శాతాపురం, ఈరవెన్ను గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు వడ్లను దళారులకు విక్రయించవద్దని సూచించారు. మాయిశ్చర్ వచ్చే వరకు వడ్లను ఆరబోయాలని రైతులకు సూచనలు చేశారు. విక్రయించి రెండు రోజుల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ రాకేష్, పీఏసీఎస్ చైర్మన్ గోనె మైసిరెడ్డి, ఉన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగొద్దు

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఈ నెల 14 నుంచి 18 వరకు జరుగనున్నందున వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జాతర నిర్వహణపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 14న జాతర ప్రారంభం అవుతుందని. వారం రోజుల్లో పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. భక్తులకు అనుగుణంగా బస్సులు నడపాలని, అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## ఆర్వీఎం హాస్పిటల్ సేవలు అభినందనీయం

### చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న



**బచ్చన్నపేట నవంబర్ 6 ( జనం సాక్షి)** ఆర్వీఎం హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు ఎంతో అభినందనీయమని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకటాచారి అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు గ్రామస్తులకు అందించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆర్ వి ఎం చేస్తున్నటువంటి సేవలు ఎంతో గొప్ప వని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనగా కట్కూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నరసింహులు.బొజ్జ వెంకన్న. కుంట్ల కమలాకరు. బండి హనుమంత రెడ్డి రెడ్డెం రాజు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**శాయంపేట నవంబర్ 6 (జనం సాక్షి):**–భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి మరియు వరంగల్ రూరల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ భూపా లపల్లి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గండ్ర జ్యోతి ఆదేశానుసారం శాయంపేట మండలం మైలారం గ్రామానికి చెందిన, లి మస్కే అశోక్ బుధవారం రోజున మర ణించగా విషయం తెలుసుకున్న మైలారం మాజీ సర్పంచ్ అరకిల్ల ప్రసాద్, మాజీ ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ అర్జల సాంబరెడ్డి గారు ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ/4000 ఆర్థిక సాయం చేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు, ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ నాయకులు నూనె కిరణ్, బత్తిని చిన్న తిరుపతి, మస్కే భాస్కర్, గడిపే చంద్రమౌళి, అరికిల్ల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కులగనన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**పరకాల రూరల్ నవంబర్ 6 (జనం సాక్షి):**–తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం రోజున ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో సర్వే చేసే అటువంటి సర్వే అధికారులు గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేసి వారి కుటుంబ వివరాలు తీసుకోవాల్సిందిగా పలు సూచనలు చేసారు. గ్రామస్తులంతా సర్వే అధికారులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు .ఈకార్యక్రమంలో పుట్ట ఓంకార్ పరకాల మండల అధ్యక్షులు ,జాతీయ బీసీ సంక్షేమ సంఘ0,దండ్రే శంకర్ మాల కుల సంఘ0 అధ్యక్షులు ,బోలిపెల్లి మల్లయ్య గౌడ కుల సంఘ0 నాయకులు, బోలిపెల్లి ప్రభాకర్ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు,వైనాల ప్రభాకర్ రజక కుల సంఘం నాయకులు,బండారి ఘటోత్కజా, బొల్లిపల్లి రవి, ఆముదాల పెల్లి మహేందర్, రవి, రవీందర్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై జాతీయ సదస్సు శిక్షణ




**నెక్కొండ, నవంబర్ 6: (జనం సాక్షి.):**భారత వినియోగదారుల సంఘాల సమాఖ్య కన్స్యూమర్ కాన్ఫేడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ ) ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి వెల్లడించారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సీసీఏ ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ స్వగృహంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో జాతీయ సదస్సు వివరాలను వెల్లడించారు. సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూగురుపల్లి శ్రావణ్ కుమార్ తో కలిసి చక్రపాణి నీకు రిటర్న్ కార్యక్రమం లక్ష్యాలను నిర్దేశించారు. తెలంగాణా రాష్ట్రంలో అక్టోబర్ 14 నుండి ప్రారంభమైన %EAT RIGHT FOOD% ఈట్ రైట్ ఫుడ్ అనే అంశము పై మూడు నెలల పాటు నిర్వహిస్తున్న సర్వే, చైతన్యం కార్యక్రమం లో భాగంగా ఈ నెల 18, 19 లలో నిజామాబాద్ జిల్లా కేంద్రం లో రెండు రోజుల వినియోగదారుల జాతీయ సదస్సు జరుగుతున్నదన్నారు. మొదటి రోజు 18 తేది కన్స్యూమర్ కాన్ఫిడేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ వినియోగదారుల ప్రతినిధుల జాతీయ కమిటీ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరుగ నున్నదన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 53 మంది జాతీయ కమిటీ ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. చీఫ్ పాట్రన్ డా. అనంత శర్మ, డా. అరుణ్ కుమార్, జాతీయ అధ్యక్షురాలు ప్రీతి పాండ్య, కార్య నిర్వాహక అధ్యక్షుడు యం. సెల్వరాజు ల అధ్వర్యంలో జరిగే గవర్నింగ్ కౌన్సిల్ లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ పై పలు తీర్మానాలు చేయనున్నట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి తెలిపారు. ఆహార కల్తీ లేని ప్రభుత్వ విధానాలు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల భాధ్యతలు అనే అంశము పై తేది 19న జరిగే జాతీయ సదస్సులో సూక్ష్మ పోషకాలను అదనంగా కలిపే ఫోర్టిఫైడ్ బియ్యం, వంట నూనెలు, వనస్పతి, పాలు, పాలపొడి నాణ్యతలలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు, ప్రభుత్వ రంగ సంస్థలైన పౌరసరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజి, ఆహార కల్తీ నిరోధక శాఖ, ఐసీడీఎస్,ఆగ్ మార్క్ , ఔషద నియంత్రణ శాఖ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ల ముఖ్య పాత్ర లపై సదస్సు జరుగనున్నదని సిసిఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి చర్ల సుదర్శన్ తెలిపారు.ఇట్టి జాతీయ స్థాయి సదస్సులో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్లు, వినియోగదారుల ప్రతినిధులు, విజిలెన్స్ మానికరం కమిటీ ప్రతినిధులు పాల్గొనాలని సి సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ కోరారు . అలాగే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా, అగ్మార్క్ , హాల్ మార్క్ తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనాలనుకొనే ప్రతినిధులు ముందుగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## ఆదివాసీలు హిందువులు ఎలా అవుతారు

### డిమాండ్ చేసిన మహేష్
### ఆదివాసీలు హిందువులు కాదు



నూగూర్ వెంకటాపురం నవంబర్ 6(జనం సాక్షి ):– ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోషెడ్యూల్డ్ ప్రాంత విచ్చిన్నానికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతోందని ఆదివాసీ నవనిర్మాణ సేన మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్ ఆరోపించారు. వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ విశ్రాంతి భవనం యందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని కుంజ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఐదవ షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. షెడ్యూల్డ్ ఏరియాలో షెడ్యూల్ 5(19) ప్రకారం వలస గిరిజనేతరులు చర స్థిరాస్తులు కలిగి ఉండడం చట్టరీత్యా నేరం అన్నారు. షెడ్యూల్డ్ చట్టాల ప్రకారం గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతం లో రాజ్యాంగ బద్దంగా నిషేదించ బడ్డారని మహేష్ అన్నారు. ఇప్పటికి వలస గిరిజనేతరులు వరద ప్రవాహం లా ఏజెన్సీ ప్రాంతం లోకి వలస వచ్చి షెడ్యూల్డ్ చట్టాల విచ్చిన్నానికి పాల్పడుతూ ఉన్నారని అన్నారు. గిరిజన సంపదను కొల్లగొడుతూ ఉన్నారని పేర్కొన్నారు. ఆదివాసీల సమస్కృతీ, సాంప్రదాయల పైన దాడి జరుగుతోందని అన్నారు. ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లంఘించి భూముల క్రయ విక్రయాలు చేస్తున్నారని అన్నారు. షెడ్యూల్డ్ ఏరి యాలో వలస గిరిజనేతరులకు కుల గణన నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇలాంటి క్రమం లో వలస గిరిజనేతరులను కుల గణన పేరుతో గుర్తిస్తే మరింత అన్యాయం ఆదివాసీలకు జరుగుతుందని అన్నారు. కుల గణనలో ఆదివాసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కోరినారు. స్వతంత్రం వచ్చిన తొలినాల్లో జరిగిన జనాభా లెక్కల్లో ఆదివాసీల కోసం మతం కలామ్ లో 'ట్రైబ్స్ 'అని పొందుపరిచి నట్టు తెలిపారు.ఝార?ండ్ రాష్ట్ర శాసన సభ ఆదివాసీలను హిందువులుగా పరిగణించ రాదని ఏక గ్రీవంగా తీర్మానం చేసినట్లు మహేష్ గుర్తు చేశారు. కుల గణన చేపట్టే అధికారులు అమాయక ఆదివాసీలను బలవంతంగా హిందూ కలామ్ పొందు పర్చొద్దని అన్నారు. వారి మతం ఏంటో వారికే తెలవనప్పుడు వారిని బలవంతంగా హిందువులుగా నెట్టడం నేరం అన్నారు.సర్వే లో ఎక్కడైనా బలవంతంగా హిందువులుగా చూపిస్తే న్యాయయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ముత్తయ్య, సుమన్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టి పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించాలి



**రాయపర్తి, నవంబర్ 06(జనంసాక్షి):**మట్టి పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించాలని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల తెలిపారు.మండలంలోని జయరాం తండా గ్రామంలో పి.వి నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మామునురు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పర్యటించి పరిశోధనలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సి.హెచ్ సౌమ్య వ్యవసాయ శాస్త్రవేత్త భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి షెడ్యుల్ తెగల ఉపప్రణాళిక ప్రకారం పరీక్షించిన మట్టి నమూనా ఫలితాలను 50 మంది మిర్చి రైతులకు అందజేశారు.వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మట్టి నమూనా పత్రాలలో సూచించిన వివరాలను బట్టి ఎక్కువ మూలకం స్థాయి ఉంటే ఎరువుల వినియోగం 25% తగ్గించాలి,తక్కువ మూలక స్థాయి సూచిస్తే ఎరువుల వినియోగం 25 శాతం పెంచాలి లేదా మద్యస్థ మూలకం విలువలు కలిగి ఉంటే ప్రతిపాదిత ఎరువుల మోతాదును మొక్కలకు అందించాలని రైతులను కోరారు.అనంతరం డా.రాజు సస్యరక్షణ శాస్త్రవేత్త మిర్చి పంటలను సందర్శించి మిరప పంటలో ఎండు తెగులు,పుచ్చు తెగులు నివారణ చర్యలను గమనించి ట్రికోడర్మ పిచికారి చేయాలని సూచించారు శీతాకాలంలో చేపలకు బ్యాక్టీరియా సంబంధిత వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.హెచ్.సౌమ్య వ్యవసాయ శాస్త్రవేత్త, డాక్టర్. రాజు,సస్యరక్షణ శాస్త్రవేత్త,డాక్టర్ జి.గణేష్ మత్స శాస్త్రవేత్త,రైతులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారుల సహకారం



**భూపాలపల్లి, నవంబర్ 6, (జనంసాక్షి) :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ని, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజులుగా దొంగతనాలు దోపిడీలు అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న తరుణంలో, ఇలాంటి వాటిని అరికట్టడం కొరకు భూపాలపల్లిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కొరకు స్వచ్ఛందంగా కొన్ని యూనియన్లు ముందుకు రావడం జరిగింది, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం కొరకు తమ వంతు సహకారంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు భూపాలపల్లి లోని ఐరన్ హార్డ్వేర్, ఎలక్ట్రికల్ ఎంటర్ప్రైజెస్ యూనియన్లు సిఐ నరేష్ కుమార్ కలిసి తమ వంతు స్వయంగా సిసి కెమెరాలు ఏర్పాటు కొరకు ఆర్థిక సాయం 1,10,000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇదే విధంగా మిగతా యూనియన్ సభ్యులు పట్టణ ప్రజలు ముందుకు వచ్చి సహకారం చేస్తే భూపాలపల్లి మున్సిపాలిటీ జిల్లా శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉంటుంది, సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావడం కోసం ఆసక్తి చూపుతున్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ



**నర్సంపేట, నవంబర్ 6 (జనంసాక్షి)** :నర్సంపేట మండలంలోని గురజాల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి బుధవారం పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలైన వారిని గుర్తించి వారి స్థితిగతులను గ్రహించి వారికి ఇవ్వటం జరుగుతుందని ఆయన అన్నారు. గురజల గ్రామానికి చెందిన భారతమ్మ. నిరంజన్. భాగ్యలక్ష్మి. పద్మ. మణెమ్మ. సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సిరపురపు నర్సయ్య మండల పార్టీ ఉపాధ్యక్షుడు గజ్జి రాజు మరియు సీనియర్ నాయకులు బండారి చందర్ రావు మండల పార్టీ అధ్యక్షు రాలు సూరం సాంబలక్ష్మి బండారి మంజుల గొడిశాల శ్రీనివాస్ కంకల వొనప్ప గడ్డం శ్రీనివాస్ డౌడు భాస్కర్ కొత్త శ్రీనివాస్ గాదె సాంబయ్య.జనగాం మల్లికార్జున్ కక్కేర్ల సూరయ్య వెంకట్ రెడ్డి భిక్షపతి అల్లి రాజు అనిల్ రాజు శ్రీనివాసు లింగమూర్తి కుమార స్వామి . కార్యకర్తలు యువనాయకులు పాల్గొన్నారు

# గ్రామ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు

◆ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ నవంబర్ 06 (జనంసాక్షి):** నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని భాదన కుర్తి, సుర్జాపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. అలాగే రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి లాభాలు గడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారా యణరెడ్డి, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, నాయకు లు గుడాల రాజన్న, కడార్ల గంగ నరసయ్య, తోట సత్యం, జన్నారపు శంకర్, రాసమల్ల అశోక్, బి.రాజేందర్ లతోపాటు ఐకేపి సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా బుధవారం అశోక్ కుమార్ పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి పూలమొక్కను అందచేసి, పరిచయం చేసుకున్నా రు. అదే విధంగా కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్, సిబ్బంది కలిసి నూతనంగా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించండి

◆ పుల్గం దామోదర్ రెడ్డి




**నడికూడ నవంబర్ 6 (జనంసాక్షి):**ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పిఆర్టియు టిఎస్ బలపరిచిన పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించండి మంచి పిఆర్సిని ఇప్పించటమే కాకుండా,ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించుటకు పీఆర్టీయూ సంఘం కృషి చేయడం జరుగుతోందని పీఆర్టీయూ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపు కొరుతూ నడికూడ మండలంలోని కంటాత్మకూర్, కౌకొండ, నడికూడ, రాయపర్తి, వరికోల్, నార్లాపూర్, చర్లపల్లి ఉన్నత పాఠశాలలలో ప్రచారం నిర్వహించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం పని చేస్తు పీఆర్టీయు తరుపున పోటీలో ఉన్న శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కాపాడే సంఘం మరియు అనేక జీవో లు సాధించిన సంఘం అని అలాంటి సంఘం తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న పోటీ చేయుచున్న పింగిలి శ్రీపాల్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ మన ప్రాంతావాసి, వరంగల్ ముద్దుబిడ్డ, ఉపాధ్యాయుల పక్షపాతి పింగిలి శ్రీపాల్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, హనుమకొండ జిల్లా, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు అచ్చ సుదర్శన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గొట్టేముక్కుల శ్రీనివాస్ రెడ్డి, మోడెం రాజేందర్ బాబు, నన్నేసాహెబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు శంకర్, జిల్లా కార్యదర్శి శరత్ గౌడ్ పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

◆ డిజిటల్ మోసాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి టీజీబి మేనేజర్ సాయికుమార్




**చెన్నూర్ ,నవంబర్ 6 (జనంసాక్షి):** మండలంలోని ఆస్నాద్ గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో విసత్య కృష్ణ కల్చరల్ రోడ్ షో ఆర్గనైజర్ బృందం వారు రైతులకు, స్వయం సహాయక సంఘ సభ్యులకు, గ్రామస్తులకు, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకులో ఉన్నటువంటి స్కీమ్స్ , పథకాల గురించి రుణాలు లోన్స్ గురించి సామాజిక భద్రత, జీవనజ్యోతి భీమా యోజన, సురక్ష బీమా పథకం, ఆటలు పెన్షన్ యోజన పథకం, ఇన్సూరెన్స్ పథకాల గురించి మ్యాజిక్ షో ద్వారా మాటల పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. డిజిటల్ మోసాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు మేనేజర్ ఉదిత సాయికుమార్ అవగాహన కల్పించారు. బ్యాంకుల పనితీరు ఖాతాదారుల సమస్యలు పరిష్కారం కొరకు ఫిర్యాదు చేయాల్సిన అధికారుల మరియు వారి టోల్ ఫ్రీ నెంబర్లను వివరాల గురించి తెలియజేశారు. బ్యాంకు పేరిట వివిధ మోసాలని అరికట్టడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని భారతీయ స్టేట్ బ్యాంక్ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఖాతాదారులకు సూచించారు. రైతులకు ఎలాంటి అనుమానం వచ్చిన నేరుగా బ్యాంకుకు వచ్చి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ ,భార్గవ్, నరేష్ ,క్యాషియర్ సత్యనారాయణ , గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి

◆ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, నవంబర్06,(జనంసాక్షి):** ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు.మామడ మండలం న్యూ సాంగ్వి లో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి, వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలోని రికార్డుల ఆధారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను గుర్తించామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఒకరు చొప్పున ఎన్యూమరేటర్లను నియమించామని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాల్సిన తీరుపై వారికి శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించామని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6,7,8, తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు (సీసీఐ) కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**నెరడిగొండ నవంబర్6(జనంసాక్షి):**రైతులకు తేమ శాతం విషయంలో సహకరించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జధవ్ అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలో గల దర్శిని జిన్నింగులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతును శాలువతో సన్మానించి పత్తితో వచ్చిన ఏడ్ల బండికి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు తేమ విషయంలో సహకరించాలని, ఆదిలాబాద్ జిల్లాలో మంచు ఎక్కువగా పడు తుంది.అందుచేత తేమ శాతం ఎక్కువ చూపి స్తుందని దాని వల్ల రైతులు నష్టపోతారని అన్నారు. అదేవి ధంగా ప్రభుత్వం రైతుల పక్షాన ఆలోచి ంచి మద్దతు ధర పెంచాలని అన్నా రు.ఈ సందర్భంగా సీసీఐ అధికారులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌ని శాలువతో సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అడ్డి గంగారెడ్డి



ఉప అధ్య క్షులు ఆడే వసంత్ రావు మాజీ ఎంపీపీ రాథో డ్ సజన్ నాయకులు సీసీఐ అధికారులు జిన్నింగ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## శ్రీ చండీక అమ్మవారికి బంగారు పుస్తెలతాడు వితరణ

◆ పుస్తెలతాడు విలువ రూ 2.20 లక్షలు



**పాలకుర్తి నవంబర్ 06(జనంసాక్షి):** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ చండిక సమేత సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలోని చండిక అమ్మవారికి బుధవారం రోజున 29 గ్రాముల 540 మిల్లీ గ్రాముల బంగారు పుస్తెలతాడును భక్తుడు సమర్పించినట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గోలి వెంకన్న-సుజాత, గోలి అరవింద్-భానుప్రియ, చల్లా మనోహర్-భవాని కుటుంబ సభ్యులు చండిక అమ్మవారికి రూ.2,20 లక్షల విలువైన 29 గ్రాముల 540 మిల్లీగ్రాముల బంగారు పుస్తెలతాడును ఆలయానికి బహుకరించినట్లు ఈవో తెలిపారు. శ్రీ సుక్తి విధానేనా పూజ చేసి అమ్మవారికి అలంకరించినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సమతా డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



**తొర్రూరు టౌన్ ,నవంబర్ 6 (జనంసాక్షి):** తొర్రూరు స్థానిక పట్టణ కేంద్రంలోని సమతా డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలోఈరోజు న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్ రఘునాథరెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఎస్ఐ రాంజీ నాయక్ , ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి , హరిబ్రహ్మాచారి , మరియు కానిస్టేబుల్ నరసమ్మ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకన్న సార్ మాట్లాడుతూ విద్యార్థినులందరికీ సైబర్ క్రైమ్ సోషల్ మీడియా ద్వారా జరిగే ఇష్యూస్, చిన్న వయసులో జరిగే వివాహముల గురించి, వివాహం జరిగిన తర్వాత సమస్యలు గురించి వివరించడం జరిగినది.ఎస్ఐ రాంజీ నాయక్ మాట్లాడుతూ విద్యార్థినిలకు రోడ్డు భద్రత గురించి, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, యువత డ్రగ్స్ మరియు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి అని సూచించారు . ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే ఒక గంటలోపు 1930 కాల్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే సైబర్ నేరాల నుండి కాపాడవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపక బృందం మరియు ఎన్ఎస్ఎస్ పిఓ రామకృష్ణ , విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## ఇంటింటి సర్వేను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



**పరకాల నవంబర్ 6 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపల్ లోని 10వ వార్డు మాదారంలోసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ కోడారి సుష్మ , స్థానిక కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్, కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, దామెర మొగిలి, ఏకు రాజు, మున్సిపల్ ఏఈ రంజిత్, మున్సిపల్ ఆర్వో రఘు, ప్రభుత్వ ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



**పరకాల (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని ప్రభుత్వ గర్ల్స్హై స్కూల్లో బుధవారం రోజున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్లో భోజనం పరిశీలించారు.ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వి ద్యార్థులకు నాణ్యమైన భోజనం లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.కనీసం అన్నం తిన్న తర్వాత వాటర్ లేని పరిస్థితి ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు .పరకాల పట్టణంలో ఉన్న గర్ల్స్ స్కూల్ బిల్డింగ్ ప్రారంభమై కనీసం రెండు సంవత్సరాలు గడుస్తున్న కూడా ఇప్పటివరకు ఆ బిల్డింగ్ పూర్తి కాక విద్యార్థులు ఇరుకు గదుల్లో చదువుకోలేక తీవ్రమైన ఇబ్బందులకు గురై విద్యార్థులు విద్యకు దూరమవుతుందన్నారు .గర్ల్స్హై స్కూల్ ప్రిన్సిపల్ తో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి బిల్డింగ్ పూర్తి చేయాల న్నారు. రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని కళ్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే సిపిఎం మహాసభలు జయప్రదం చేయండి

◆ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య



**మరిపెడ, నవంబర్ 6 (జనంసాక్షి):**నేడు సిపిఐ ఎం 9వ మహాసభలు మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో జరుగుతున్న సందర్భంగా నిన్న బుధవారం మరిపెడ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం దుండి వీరన్న అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య గారు హాజరై వారు మాట్లాడుతూ రేపు జరగబోయే సిపిఎం 9వ మహాసభలకు వాటి జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ గారు, సిపిఎం పార్టీ జిల్లా నాయకత్వం హాజరవుతున్నది కావున ఈ మండల మహాసభను జయప్రదం చేయవలసిందిగా కోరుతూ ఈ దేశములో బడుగు బలహీన వర్గాలకు సిపిఎం ఎర్రజెండా పార్టీలే అండ అన్నారు ఈ మధ్యకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జిల్లా వ్యాప్తంగా మరిపెడ మండల కేంద్రంలో కూడా పోరాటాలు ఉద్యమాలు చేసిన ఘనత సిపిఎం పార్టీకే ఉందని వారన్నారు రేపు జరగబోయే మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి ప్రజల్ని ఎలా చైతన్యం చేయాలి పార్టీని ఈ మండలంలో ఎలా బలోపేతం చేయాలని ఈ మండల మహాసభ మండలంలో ఉన్న పార్టీ సభ్యులతో చర్చించి ప్రజలకు ఉపయోగపడే ఒక మంచి విధానాన్ని నినాదాన్ని ఇస్తుందని సిపిఎం పార్టీ ఇచ్చే పిలుపులకు ప్రజా ఉద్యమాలకు మండలంలో ఉన్న మేధావి వర్గం రైతు వర్గం విద్యార్థులు యువకులు, కూలీలు అండదండనిచ్చి ఉద్యమాన్ని ముందుకేసి తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాణాల రాజన్న లక్ష్మణ్ దుండిరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11 వరకు డిగ్రీ పరీక్ష ఫీజు గడువు పెంపు

◆ బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

◆ ఒకటి మూడు ఐదు సెమిస్టర్లకు అవకాశం



**బెల్లంపల్లి, నవంబర్ 6, (జనంసాక్షి):**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 1, 3, 5వ సెమిస్టర్ల రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్ పరీక్ష ఫీజులను చెల్లించడానికి గడువును ఈనెల 11వ తేదీ వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పరీక్షల నిర్వహణ అధికారిని ఎంఏ రేష్మ తెలిపారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఫీజు గడువు చెల్లింపు తేదీలను పొడిగించారని పేర్కొన్నారు. పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 11వ తేదీ వరకు ఆన్లైన్లో చెల్లించవచ్చని వివరించారు. కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న మరియు విద్యా సంవత్సరాలు పూర్తి చేసుకుని బ్యాక్లాగ్ పరీక్షలు రాయాలనుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఈ విషయమై కళాశాల కార్యాలయంలో పని దినాల్లో, పని వేళల్లో సంప్రదించాలని కోరారు. ఫీజులు చెల్లించిన విద్యార్థులు సంబంధిత పత్రాలను కళాశాల కార్యాలయంలో అందజేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పరీక్షల నిర్వహణ అధికారిని రేష్మ ఎం ఏ గార్లు సూచించారు. మరిన్ని వివరాల కోసం 9959269975 నెంబర్లో సంప్రదించాలన్నారు.

## తప్పుడు ప్రచారం చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు



**వరంగల్ బ్యూరో, నవంబర్ 06 (జనంసాక్షి):** ప్రెస్ క్లబ్లో గలాటా సృష్టించి, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రెస్ క్లబ్ బాధ్యులు. మంగళవారం, బుధవారం ప్రెస్ క్లబ్లో కొందరు జర్నలిస్టులమంటూ ప్రవేశించి ప్రెస్ క్లబ్ బాయ్ ని దుర్భాషలాడటమే కాకుండా అక్కడే ఉన్న కోశాధికారి అమర్ ఇదేంటని అడిగినందుకు ఆయనపై సైతం దురుసుగా ప్రవర్తించి అక్కడనుండి వెల్లిపోయిన ఒక వ్యక్తి. నిన్న సాయంత్రం వివిధ సామాజిక మాధ్యమాలలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జర్నలిస్టులను గౌరవించాలని, పద్ధతి మార్చుకోవాలని డీజేఎఫ్ పేరిట తప్పుడు ప్రకటన చేశారు. బుధవారం ఉదయం కొందరిని వెంటవేసుకు వచ్చి క్లబ్ లో హంగామా చేస్తూ. అక్కడ ఉన్న క్లబ్ బాధ్యులు, పలువురు జర్నలిస్టులతో దురుసుగా ప్రవర్తించి, దుర్భాషలాడారు.మాకు ఇక్కడకు వచ్చే హక్కు ఉంది. మిమ్మల్ని అడగటానికి మీరెవరంటూ దురుసుగా ప్రవర్తించారు. గౌరవప్రదమైన జర్నలిజం వృత్తిపట్ల ప్రజల్లో చులకన భావం కలిగేలా ప్రవర్తించే ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదనే నిర్ణయంతో వెంటనే జరిగిన సంఘటనలను గౌరవ పోలీస్ కమిషనర్కి వివరించి, సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటం జరిగింది. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సుబేదారి ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ రెడ్డిని కోరటం జరిగింది. నకిలీ విలేఖరుల విషయంలో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

◆ గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్ నెట్ విస్తరించాలి ◆ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జిల్లాలో నూరు శాతం సాచురేషన్ మోడ్ లో అంతర్జాల సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాల నెట్ సేవలపై బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్ తదితర సర్వీస్ ప్రొవైడర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నలుమూలల వరకు ఇంటర్నెట్ సేవలు విస్తరించడం అత్యంత కీలకమని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు సర్వీస్ ప్రొవైడర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజలకు అన్ని ఆన్లైన్ సేవలు సులభంగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ విధానాలు ప్రతి వ్యక్తికి చేరేలా కృషి చేయాలని సూచించారు. పలిమెల, మహాదేవపూర్, మహాముత్తారం మండలాల్లో నెట్ వర్క్ సమస్య ఉందని టవర్ల ఏర్పాటుకు అటవీశాఖ అనుమతుల జారికి చర్యలు తీసుకుంటామని జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబురావు, బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్ సర్వీస్ ప్రొవైడర్లు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే సిబ్బందికి సహకరించాలి :ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ నవంబర్ 06 (జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించి వారి పూర్తి వివరాలను సర్వే అధికారులకు అందజేయాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని సత్తనపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచసిన సమగ్ర సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల జీవన సరళి పూర్తిస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే విధంగా ఈ సర్వే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. అందులో భాగంగానే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలకు సంబంధించి నిర్వహిస్తున్న సమగ్ర సర్వే అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజలు ఇచ్చిన వివరాలను గోప్యంగా ఉంచబడతాయని సంబంధిత అధికారులు ఇది గమనించాలని సూచించారు. సమగ్ర సర్వే నిర్వహిస్తున్న అధికారులపై పరిశీలకులుగా ఉన్న ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటారన్న విషయాన్ని స్థానికంగా వివరాలు సేకరిస్తున్న సిబ్బంది గమనంలో ఉంచుకోవాలని ఎమ్మెల్యే నొక్కి చెప్పారు. ఇంటింటా సర్వే నిర్వహించే ప్రభుత్వ సిబ్బందికి ప్రజలు ఓపికగా సమాధానాలు చెప్పి వారితో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్ రావు, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, ఖానాపూర్ పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప రెడ్డి, నాయకులు కడార్ల గంగ నరసయ్య, తోట సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు



**బెల్లంపల్లి, నవంబర్ 6, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గంలో గురువారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం 11.30 గంటలకు తాండూర్ మండలంలోని రేపెల్లి వాడలో శ్రీరామ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ద్వారా నిర్వహించే పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 12.00 గంటలకు తాండూర్ మండలం తాండూర్ గ్రామ పంచాయితీలో డియంఎఫ్టి నిధుల ద్వారా మంజూరు అయిన కమ్యూనిటి హాల్ భవనం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.00 గంటలకు మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే దిశ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణతో కలిసి పాల్గొంటారు. సాయంత్రం 5.30 గంటలకు బెల్లంపల్లి పట్టణం రైల్వే రడగంబాల బస్తీలో శ్రీ దుర్గా దేవి దేవాలయ ధ్వజస్తంబ ప్రతిష్టాపన కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి పాల్గొంటారు. రాత్రి 7.00 గంటలకు మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్ అమ్జద్ బాయ్ ప్రగతి జూనియర్ కాలేజిలో గ్యార్మి విందు కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి పాల్గొంటారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టి కార్యకర్తలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి కోరారు.

# సమగ్ర కుటుంబ సర్వేని పరిశీలించిన ఎమ్మెల్యే



**నెరడిగొండ నవంబర్6(జనంసాక్షి):**సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జధవ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ఈ నెల26 వరకు నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు నుండి ప్రారంభమైన ఇండ్ల జాబితా సర్వేను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జధవ్ పాల్గొని సమగ్ర సర్వేను పరిశీలించారు. ఎన్యుమారెటర్లు ష్టిక్కర్ ఇంటింటికీ అతికిస్తున్న తీరును పరిశీలించి పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ ఎంపీడీఓ ఎంపీఓ ఎన్యూమారేటర్లు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీయూటీఎఫ్ పోస్టర్ విడుదల చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్




**నెరడిగొండ నవంబర్6(జనంసాక్షి):**6వ రాష్ట్ర విద్యా మహాసభలకు ఆహ్వానంలో భాగంగా బుధవారం రోజున తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు నెరడిగొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఈనెల 10,11 తేదీలలో ఆదిలాబాద్ లో జిల్లా కేంద్రంలో జరిగే 6వ రాష్ట్ర విద్యా మహాసభలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ చేతుల మీదుగా చలో ఆదిలాబాద్ టీయూటీఎఫ్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సురేష్ వైద్య కిరణ్ నారాయణరెడ్డి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# పథకాల వర్తింపులో పారదర్శకత ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ నవంబర్ 06 (జనంసాక్షి)**ప్రభుత్వ పథకాలు ప్రజల దరికి చేర్చుటలో ప్రభుత్వం పారదర్శకతతో పని చేస్తుందని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు ఆపత్కాలంలో ఆసరాగా ఉండేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి ఉద్దేశమని ఆయన అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధి పొందే అవకాశం ఉందని అన్నారు. ఆసుపత్రుల్లో వైద్య ఖర్చుల నిమిత్తం సహాయనిధి ఉపకరిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ రాజురా సత్యం, కావలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొనికేని దయానంద్, షబ్బీర్ పాషా, పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, కౌన్సిలర్ కిషోర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి, నాయకులు తోట సత్యం, కడార్ల గంగ నరసయ్య, గాజుల గంగన్న, శంకర్, అమానుల్లా ఖాన్, జన్నారపు శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ ఆద్వర్యంలో కస్తూర్బా పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ



**పర్వతగిరి, నవంబర్ 6,(జనం సాక్షి).**పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం కు రోటరీ క్లబ్ వరంగల్ శాఖ వారు బుధ వారం రోజు మైక్ సెట్ (120 వాట్స్ )బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కేజీబివి స్పెషల్ ఆఫీసర్ నాజియ సల్మా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా వరంగల్ జీసీడిఓ ఫ్లోరెన్స్,ఎంఈఓ గాయపు లింగారెడ్డి,రోటరీ క్లబ్ వరంగల్ ప్రెసిడెంట్ కురువెల్లి రాజగోపాల్ రావు హాజరు అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకు పేదరికం ఎప్పుడూ అడ్డు కాదని కష్టపడి చదువుకొని జీవితం లో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ సెక్రటరీ గంట వేణుగోపాల్,పాస్ట్ ప్రెసిడెంట్ దీకొండ నరసింహ రావు,ఇమిడియేట్ ప్రెసిడెంట్ కొండూరి శివప్రసాద్,డైరెక్టర్ గాదె ఎల్లారాజు, ఇన్నార్వీల్ క్లబ్ మాజీ గవర్నర్ విజయా రాజగోపాల్ రావు,సీసీఓ గారే జయరాజ్,కేజీబీవీ సీఆర్టిలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నేడు తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం



**తొర్రూర్ టౌన్, నవంబర్ 7 (జనం సాక్షి)** తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి మరియు పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఈరోజు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, దానసరి సీతక్క, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, విశిష్ట అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి , మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు జన్నపురెడ్డి భరత్ చంద్రారెడ్డి హాజరుకానున్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**బచ్చన్నపేట ( జనం సాక్షి)** బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గ్రామ ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు సెంటర్ ఆవరణలో ఉన్న ధాన్యం రాశులను పరిశీలించి కమిటీ వారి ద్వారా తేమ కొలిచే యంత్రంతో తేమను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులతో అడిగి తెలుసుకున్నారు. వారు కొనుగోలు టోకెన్ ప్రకారం సజావుగా సకాలంలో జరుగుతుందని అడిషనల్ కలెక్టర్ కు చెప్పారు. అలాగే దొడ్డు ధాన్యం సన్న ధాన్యం రికార్డులను కొనుగోలు చేసే ప్రాంతమును సందర్శించి ఆన్లైన్ చెల్లింపు విధానం ఓపిఎంఎస్ డాటా ఎంట్రీ ని పరిశీలించి ఐరిష్ ద్వారా చెల్లింపు విధానము పరిశీలన చేసి పూర్తిస్థాయి రికార్డులు మెయింటెనెన్స్ ఆన్లైన్ ప్రాసెస్ ఐరిష్ విధానం ఓపిఎంఎస్ చాలా బాగుందని కొనుగోలు కమిటీ నిర్వాహలకు మరియు సెంటర్ఇంచార్జి సత్యనారాయణ సిసిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రకాష్ రావు. డీటీలు.రైతులు కొనుగోలు కమిటీ నిర్వాహకులు గంగం వాని.బండ నిర్మల. మహేశ్వరి పాల్గొన్నారు

# రవిత్రేణిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి,నవంబర్ 06 (జనంసాక్షి):**రాయపర్తి మండలం మైలారం గ్రామంలో కోలా సంపత్ -అనూషల కూతురు రవిత్రేణి నూతన వస్త్ర ఫలపుష్ప లంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జెడ్పీటీసి రంగు కుమార్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




మరిపెడ నవంబర్ 6 (జనం సాక్షి)పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మరిపెడ పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. బుధవారం మరిపెడ మండలంలోని ఎల్లంపేట స్టేజి వద్ద జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఇంటి లోపల, బయట పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పగటి పూట కుట్టే దోమ వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని, ఈ దోమ మంచినీటి నిల్వల్లో వృద్ధి చెందుతుందన్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఇంటి పరిసరాల ప్రాంతాల్లో ఉండే కుండీలు, కూలర్లలో, ఉపయోగంలేని వస్తువుల్లో నీటి నిల్వలను తొలగించాలన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు.నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దని, ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ప్రస్తుత సమాజంలో చాలా మంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్లశ్రద్ధ చూపడం లేదన్నారు. ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ, షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.నిత్యం వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగాజీవించవచ్చునని హితవు పలికారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. అనంతరం జన వికాస సంస్థ మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఏఎన్ఎంలు కీర్తి, అశ్విని,సంస్థ సహా కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర దొనికెన ఉపేంద్ర, ఆశా కార్యకర్త నసీమా, గ్రూప్ లీడర్లు మునెమ్మ,సుజాత, బుజ్జి,సత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకే ప్రాధాన్యత



నల్లబెల్లి నవంబర్ 06 (జనంసాక్షి): రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకే ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్ రెడ్డి అన్నారు. మండలంలోని ముచ్చింపుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీని వీడి బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో రాణాప్రతాప్ రెడ్డి సమక్షంలో బుధవారం బిజెపి లో చేరారు. ఈ సందర్భంగా వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాణాప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ వార్డు సభ్యులుగా, సర్పంచ్ అభ్యర్థులుగా యువకులకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక గ్రామాలను కైవసం చేసుకుంటామని దీమ వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీలో చేరిన వారందరికీ సముచిత న్యాయం జరిగేలా చూస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో నల్లబెల్లి మేఘం, ఇనగల రవి, ధైనంపెల్లి సుమన్, గోలకొండ రవి, దూపెల్లి స్వామి, బొట్ల కిషోర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్ గౌడ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పల్లకొండ శ్రీను, మండల యువ మోర్చా నాయకుడు తిరుపతి, ముచ్చింపుల గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరంజీవి పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి



నల్లబెల్లి నవంబర్ 06 (జనంసాక్షి): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు మండల ప్రజలు సహకరించాలని తహసిల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మండలంలోని శనిగరం, రామతీర్థం గ్రామాలలో నిర్వహించే సర్వేలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా జరిగేలా చూడాలని కోరారు. సర్వే కోసం ఇంటికి వచ్చిన ఎన్యుమరేటర్లకు కుటుంబ సభ్యులు సరైన సమాచారాన్ని అందించి వారికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# గ్రామాలలో సోషల్ ఎకనామిక్ సర్వే ప్రారంభం

## ఇంటింటికి డోర్ స్టిక్కరింగ్ లు వేసిన ఎన్యుమరేటర్లు



జనం సాక్షి,చెన్నారావుపేటసోషల్ ఎకనామిక్(సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల) సర్వే గ్రామాలలో బుధవారం ప్రారంభమైంది .మండలంలోని బోజేర్వు గ్రామంలో సోషల్ ఏకానామిక్ సర్వేలో భాగంగా గ్రామంలో ఇంటింటికి స్టిక్కర్లను పంచాయతీ కార్యదర్శి స్వరాజ్యం ఆధ్వర్యంలో ఎన్యుమరేటర్స్ గ్రామ కారోబార్ సమక్షంలో అంటించడం జరిగింది.ఈ నెల 9వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జరిగే సర్వేకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ప్రతి ఇంటికి సర్వేకు వచ్చే తేదీని కూడా స్టిక్కరింగ్ లో పేర్కొన్నారు.అలాగే సర్వేకు వచ్చిన ఎన్యుమరేటర్ కు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, ధరణి పట్టా, అందరి విద్యార్హతలు, గ్యాస్,తదితర వివరాలను తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్స్ ముదురుకోళ్ల సంపత్, గుగులోతు బాలు, కరోబార్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



నల్లబెల్లి నవంబర్ 06 (జనంసాక్షి): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెంది మరో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బోల్లోనిపల్లి గ్రామ జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగింది. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం దుగ్గొండి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన హర్షం రాజేష్(27), శాంపేట మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన మంద సాయిరాం టీఎస్ 24 డి 8630 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై వస్తుండగా బోలోనిపల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారి మూలమలుపు వద్ద ఎంహెచ్ 20 ఇజి 4750 నెంబర్ గల డీసీఎం బ్రేక్ డౌన్ అయి రోడ్డుపై ఆగి ఉన్నది. అదే సమయంలో ద్విచక్ర వాహనం ఒక్కసారిగా డీసీఎం ను బలంగా ఢీకొనడంతో హర్షం రాజేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని అన్న హర్షం రాకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ బాబు తెలిపారు.

# నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గోపాల్ రావు కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఐ.ఎన్.టీ.యు.సి



ములుగు ప్రతినిధి,నవంబర్ 06(జనంసాక్షి).జిల్లా నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు కి ములుగు జిల్లా పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (3194) జిల్లా అధ్యక్షులు వంగేటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శ కె శ్రీనివాస్, కోశాధికారి సి హెచ్ వినోద్, ఆధ్వర్యంలో డి ఎం హెచ్ ఓ కార్యాలయం కు వెళ్లి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేయడం చేశారు.అనంతరం పారా మెడికల్ ఉద్యోగులం అందరం శక్తి వంచన లేకుండా విధులు నిర్వహించి జిల్లాకు మంచిపేరు తెచ్చేందుకు సహకరిస్తామని ఉద్యోగుల తరపున యూనియన్ జిల్లా అధ్యక్షులు వంగేటి వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. అలాగే పారామెడికల్ ఉద్యోగులకు నష్టం జరగకుండా సహకరించాలని, ఉద్యోగులకు విధుల పట్ల సహకారం అందించాలని కోరడం జరిగింది.దీనికి డాక్టర్ గోపాలరావు సానుకూలంగా స్పందించారన్నారు.ఈ కార్యక్రమంలో జి దుర్గారావు, సాంబయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్ సంపత్ జిల్లా సంఘ సభ్యులు, జె సురేష్ , ఉపేంద్ర, పూల్ బంధ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

# నూతన అద్దె భవనంలోకి పోలీస్ స్టేషన్ మార్పు



పెద్దవంగర నవంబర్ జనం సాక్షి )మండలం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు అవుతుంది. ఈ ఎనిమిది సంవత్సరాలు మండల కేంద్రంలోని రామచంద్రు తండా ఎక్స్ రోడ్డు వద్ద పోలీస్ స్టేషన్ ఉన్న విషయం తెలిసిందే. తొర్రూర్ నుంచి తిరుమలగిరి పోయే ప్రధాన రహదారి మరమ్మతులో భాగంగా రహదారి వెడల్పు చేయడంతో పోలీస్ స్టేషన్ మార్పు చేయడం జరిగింది. అంబేద్కర్ చౌరస్తా సమీపంలో ప్రధాన రహదారి వెంబడి పోలీస్ స్టేషన్ నూతన అద్దె భవనాన్ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ బుధవారం ప్రారంభించారు. ఆయనకు డీఎస్పీ, సిఐ, ఎస్ఐలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకుడు పెద్దన్న శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్పీ నూతన భవనాన్ని, గదులను, ఆవరణాన్ని, వివిధ రకాల రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసు వివరాల గురించి ఆరా తీసి ఎస్సైకి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కృష్ణ కిషోర్, సీఐ జగదీష్, ఎస్సైలు క్రాంతి కిరణ్, రాజు, ఉపేందర్, పోలీస్ సిబ్బంది రాజారాం, సుధాకర్ గౌడ్, సంతోష్, ప్రశాంత్, ఈర్య, శ్రీను మొదలగు వారు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## ఎంపీడీవో జయశ్రీ



చిట్యాల నవంబర్ 6 (జనంసాక్షి) కుల గణన సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో జయశ్రీ ,ఎమ్మార్వో హేమ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలో నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను ఎంపీడీవో జయశ్రీ, ఎమ్మార్వో హేమ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా వివరాలు సేకరణ చేయాలని సూచించారు. కుటుంబ వివరాలు చెబితే ఏదో జరుగుతుందని అపోహ వద్దని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు .ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్లెట్లో పొంద పరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారని ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని పేర్కొన్నారు.

# పేకాట ఆడుతూ పట్టుబడిన వ్యక్తుల అరెస్ట్

నస్పూర్, నవంబర్ 6, (జనం సాక్షి): నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీ లో బుధవారం పేకాట ఆడుతున్న 5 వ్యక్తులు నస్పూర్ పోలీసులకు పట్టుబడ్డారు. నస్పూర్ ఎస్సై సుగుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం సుందరయ్య కాలనీకి చెందిన చింతల నరేష్ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు నస్పూర్ పోలీసులు అతని ఇంటిపై దాడి చేసి సిరిగిరి దాశరథ్,మౌటం జనార్ధన్,సిరిగిరి రమేష్,మౌటం రాజు అను వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 2500 నగదు,మూడు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.